క్లుప్తంగా

నేడు వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

సామర్లకోట: వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు తెలిపారు. ఆదివారం ఉదయం సామర్లకోట పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణతో పాటు పట్టణ పరిధిలోని సిరి మానసిక దివ్యాంగుల దివ్యాంగుల కేంద్రంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ, ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ ఉంటుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, సర్పంచ్, ఎంపీటీసీలు హాజరుకావాలన్నారు.

పిఠాపురంలో...

పిఠాపురం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఆదివారం పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నట్టు శనివారం పార్టీ వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్యే పెండెం దొరబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారని చెప్పారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, కన్వీనర్ హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నేడు ఉచిత ఆరోగ్య పరీక్షలు

సామర్లకోట: స్థానిక జయలక్ష్మి సినిమా థియేటర్ వెనుక ఉన్న సత్యనారాయణపురంలో ఆదివారం ఉదయం నుంచి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకుడు విన్నకోట సురేష్ తెలిపారు. ఈ వైద్య పరీక్షలల్లో భాగంగా సుగర్, బీపీ పరీక్షలను ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. మర్ని వివరాలకు సెల్ నెంబరు 98664 11346ను సంప్రదించాలన్నారు.

సావిత్రీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి



సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సామర్లకోట: సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగా ఉండూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్ని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. శ్రామిక మహిళా నాయకులు ఎస్తేర్ రాణి, మహాలక్ష్మి, బేబీ, ఎస్.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరుకు టిడ్కో ఇళ్ల అప్పగింత

కాకినాడ: మార్చి నెలాఖరుకు టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించేలా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అధికారులను కోరారు. శనివారం ఆయన నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్, ఏడీసీ సీహెచ్ నాగనరసింహారావు, వైఎస్సార్ సీపీ కాకినాడ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్నసాగర్, వివిధ శాఖల అధికారులతో పర్లోపేట టిడ్కో గృహ సముదాయాన్ని సందర్శించి, మౌలిక వసతుల కల్పన, ఇళ్ల నిర్మాణ ప్రగతి, రుణాల మంజూరు తదితర అంశాలపై సమీక్షించారు. ఇళ్లలో విద్యుదీకరణ, ప్లంబింగ్ తదితర పనులు పరిశీలించి సూచనలిచ్చారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలోనే చెప్పిన విధంగా 2056 ఇళ్లకు మార్చి నెలాఖరు నాటికి 1152 ఇళ్లను తొలి విడతగా అందజేస్తున్నట్టు తెలిపారు. వీరంతా ఏప్రిల్ మొదటి వారంలో కానీ, రెండో వారంలో కానీ గృహప్రవేశాలకు సిద్ధం కావాలన్నారు. రెండో విడత ఇళ్లను ఏప్రిల్ నెలాఖరునాటికి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే వెంట టీపీ ఆర్వో మానే కృష్ణమోహన్, టిడ్కో ఈఈ రీటా, సిటీ మిషన్ మేనేజర్ వెంకటరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాసుపల్లి కృష్ణ ఉన్నారు.

ముస్లింల శ్మశానవాటిక అభివృద్ధికి చర్యలు

కాకినాడ: కాకినాడ పర్లోపేటలో ముస్లింల శ్మశాన వాటికను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చెప్పారు. ఆ ప్రాంత ముస్లిం పెద్దల ఆహ్వానం మేరకు శనివారం ఎమ్మెల్యే ద్వారంపూడి పర్లోపేట మసీదును సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.

సీపీఆర్ చికిత్సపై అవగాహన

కిర్లంపూడి: గుండెపోటు వచ్చినప్పుడు చేసే కార్డియో పల్మనరీ రెస్యూటేషన్ (సీపీఆర్) చికిత్సపై కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. రిటైర్డ్ గవర్నమెంట్ సివిల్ సర్జన్ ఏవీ రమణ టోల్‌ప్లాజా సిబ్బందికి సీపీఆర్ చికిత్సపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపోటు వస్తే ఊపిరి తీసుకోలేకపోవడం, రక్తప్రసరణం మందగించడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. అలాంటి సమయంలో అత్యవసర చికిత్సగా సీపీఆర్ నిర్వహించాలన్నారు. గుండెపోటుకు గురైన వ్యక్తి ఎడమవైపు చాతిపై చేతులతో వేగంగా ఒత్తాలన్నారు. తొలుత అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో టోల్‌ప్లాజా మేనేజర్ కృష్ణ చైతన్య, అకౌంటెంట్ రాజశేఖర్, కరీముల్లా, సుబ్బారావు, ధనకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్.. టెన్షన్



జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కాకినాడ డీఎస్పీ మురళీకృష్ణారెడ్డి



పోలవరం గట్టు యాక్సిడెంట్ పాయింట్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తున్న పోలీసులు

- హైవేపై ప్రమాదాలకు నిలయాలుగా ముఖ్య కూడళ్లు
- తరచూ యాక్సిడెంట్లు
- నివారణకు అధికారులు చర్యలు

పిఠాపురం: స్పీడుకు బ్రేక్ వేయకపోతే ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. జాతీయ రహదారిపై ప్రమాదాల తరచూ జరుగుతున్నప్పటికీ ఎక్కువగా మూడు, నాలుగు రోడ్ల కూడళ్లలో సంభవిస్తున్నాయి. ముఖ్యంగా 216, 16వ నంబర్ల జాతీయ రహదారుల్లో స్థానిక రోడ్లు కలిసే చోట తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

216వ జాతీయ రహదారిపై పిఠాపురం పాదగయ సెంటర్, విరవాడ రోడ్డు, గోకివాడ, రాయవరం, బి.ప్రత్తిపాడు, తాటిపర్తి, చెందుర్తి జంక్షన్లు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. అలాగే ఈ జాతీయ రహదారిలో కొడవలి జంక్షన్, చెందుర్తి జంక్షన్, వన్నెపూడి జంక్షన్ తదితర ప్రాంతాల్లో ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. జాతీయ రహదారిపై వాహనాలు అతి వేగంగా వెళుతుంటాయి. వాటిని చూసుకోకుండా పక్క రోడ్ల నుంచి వెళ్లే వాహనదారులు నిర్లక్ష్యంగా జాతీయ రహదారిని క్రాస్ చేస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలకు అతి వేగంతో పాటు వాహనదారుల నిర్లక్ష్యం కారణమవుతున్నాయి. ఇటీవల తరచూ ప్రమాదాలు సంభవిస్తున్న గొల్లప్రోలు మండలం వన్నెపూడి, చెందుర్తి పోలవరం కాలువ గట్టు ప్రాంతాలను పోలీసు ఉన్నతాధికారులు పరిశీలించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరికల బోర్డులతో పాటు వేగ నిరోధక ఏర్పాట్లు చేయాలని ఇటీవల ప్రమాదకర ప్రాంతాలను పరిశీలించిన డీఎస్పీ మురళీకృష్ణారెడ్డి పిఠాపురం సీఐ వైఆర్‌కే శ్రీనివాస్‌కు సూచించారు.

నివారణ ఇలా..

రోడ్డు క్రాసింగ్‌లు ఉన్న చోట వాహనదారులు అప్రమత్తం చేయాలి. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. జాతీయ రహదారిని క్రాస్ చేసేటప్పుడు చాలా అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు భద్రతా నియమ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించాలి.

రక్షణ చర్యలు చేపట్టాం

జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్న గొల్లప్రోలు మండలం వన్నెపూడి, చెందుర్తి పోలవరం కాలువ గట్టు ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాం. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని కాకినాడ డీఎస్పీ మురళీకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు గొల్లప్రోలు మండలం చెందుర్తి, వన్నెపూడి, కొడవలి జాతీయ రహదారి రోడ్డు క్రాసింగ్‌ల వద్ద స్పీడు బ్రేకర్లు నిర్మించే చర్యలు తీసుకున్నాం. దీనిలో భాగంగా హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేశాం. రోడ్డు క్రాసింగ్‌లు ఉన్న చోట వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి. మెయిన్ రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పటికే గ్రామస్తులకు అవగాహన కల్పించాం. ప్రస్తుతం ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరికల బోర్డులతో పాటు వేగ నిరోధక ఏర్పాట్లు చేశాం.

వైఆర్‌కే శ్రీనివాస్, సీఐ, పిఠాపురం

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలి



వైఎస్సార్ సీపీలో చేరిన కార్యకర్తలతో దవులూరి దొరబాబు

- హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి
- జనసేన, టీడీపీ నుంచి వంద మంది చేరిక

సామర్లకోట: పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మండల పరిధిలో పీబీ దేవం గ్రామంలో టీడీపీ, జనసేన నుంచి 100 మంది వైఎస్సార్ సీపీలోకి చేరిన సందర్భంగా శనివారం సాయంత్రం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దొరబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చేరిన కార్యకర్తలకు పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. దీర్ఘకాలం తరువాత స్థానికుడిగా నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పోటీ చేయడానికి సీఎం జగన్ అంగీకరించారని, ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని యువత ముందుకు వచ్చి గ్రామ సీనియర్ నాయకుడు మలకల సూరిబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరడం ఆనందంగా ఉన్నదని చెప్పారు. దివంగత ఎమ్మెల్యే ఉండవిల్లి నారాయణమూర్తిని మరిపించేలా ప్రజా సేవ చేస్తానని, తనకు ఒక అవకాశం ఇవ్వాలని దవులూరి కోరారు. ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, ఎంపీటీసీ సభ్యుడు మలకల సూరిబాబు, సొసైటీ అధ్యక్షుడు మలకల వరహాల బాబు, సర్పంచ్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ మలకల సత్య, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, ఉబా జాన్‌మోజెస్, పార్టీ జిల్లా పంచాయతీరాజ్‌శాఖ అధ్యక్షుడు మోరంపూడి రంగనాయకులు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, పెద్దాపురం జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, తోటకూర గంగాధర్ పాల్గొన్నారు.

శృంగార వల్లభుని దర్శనానికి పోటెత్తిన భక్తులు



అన్నదానం వద్ద భక్తుల క్యూ



భక్తుల నుంచి పూజలందుకుంటున్న తిరుపతి శృంగారవల్లభ స్వామి

విరాళాలు, టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ.3.42 లక్షల ఆదాయం

పెద్దాపురం: మండలంలోని తొలి తిరుపతి స్వయంభూగా పేరొందిన శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. వేకువ జాము నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. జిల్లా దేవదాయ శాఖ కమిషనర్, ఇన్‌చార్జి ఆలయ ఈఓ పులి నారాయణమూర్తి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు స్వామిని అలంకరించి, అనంతరం భక్తులకు ఆశీర్వచనం చేశారు. భక్తుల నుంచి అన్నదానం, విరాళాలు, దర్శనం, కేశఖండన టిక్కెట్ల ద్వారా శనివారం ఒక్కరోజు సుమారు 03,42,173 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఈఓ తెలిపారు. అనంతరం నిర్వహించిన ఉచిత పులిహోర ప్రసాదంతో పాటు అన్నదానంలో భక్తులు క్యూ కట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుంచే బుచ్చిరాజు, కర్రి జగదీష్ హాజరు కాగా సుమారు పదివేల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

ఎంపీపీ కారే సుధ



నాగులాపల్లిలో గ్రావెల్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన నాయకులు

కొత్తపల్లి: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ కారే సుధ అన్నారు. మండలంలోని నాగులాపల్లిలో మండల పరిషత్ నిధులు రూ.16 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. మూడు గ్రావెల్ రోడ్లకు రూ.5.25 లక్షలు, సీసీ డ్రైన్‌కు రూ.4 లక్షలు, సీసీ రోడ్డుకు రూ.2 లక్షలు, సచివాలయ భవన నిర్మాణానికి మరో రూ.5 లక్షలు మండల పరిషత్ నిధులు కేటాయించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో నాగులాపల్లిలో వైఎస్సార్ సీపీకి అత్యధిక మెజార్టీ వచ్చిందన్నారు. ఎమ్మెల్యే పెండెం దొరబాబు సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న లే అవుట్‌పై కొంతమంది ప్రతిపక్ష నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టాలు ఇవ్వడమే కాకుండా స్థలాలను అప్పగించి గృహాలు నిర్మించునేందుకు ప్రభుత్వం నుంచి రుణాలు మంజూరు చేస్తామన్నారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెట్టుబత్తిన సురేష్‌కుమార్, మాజీ ఎంపీపీ అబ్బిరెడ్డి బావన్నారాయణరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు ఆనాల సుదర్శన్, ఎంపీటీసీ అనిశెట్టి సుభాషిణీ, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ డివిజన్ కమిటీ సభ్యుడు బండి దావీదు, పీఏసీఎస్ అధ్యక్షుడు అబ్బిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎఫ్‌టీయూ అధ్యక్షుడిగా నారాయణమూర్తి



సమావేశంలో ఏఐఎఫ్‌టీయూ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పిఠాపురం: అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏఐఎఫ్‌టీయూ) అధ్యక్ష, కార్యదర్శులుగా డి.నారాయణమూర్తి, కుంచే అంజిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పిఠాపురం సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో శనివారం ఏఐఎఫ్‌టీయూ సమావేశం నిర్వహించారు. ఏఐఎఫ్‌టీయూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టీయూ పిఠాపురం నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. నియోజకవర్గంలో అన్ని కార్మిక సంఘాల సభ్యులు, కార్మికుల సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తామని సంఘ నాయకులు తెలిపారు. ఈ నెల 21న రాజమహేంద్రవరంలో నిర్వహించే మోతా వెంకటరావు వర్ధంతి సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు కె.సతీష్, బి.ఏసుబాబు, నూతన కమిటీ సభ్యులు మొగలి కనకమహాలక్ష్మి, యువరాజు, పి.రాయుడు, తోట చంద్రరావు, పిల్లా ఏసుబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం

ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు



కాండ్రకోటలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న దొరబాబు

పెద్దాపురం: విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మండలంలోని కాండ్రకోట గ్రామంలో శనివారం మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దొరబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గతమెన్నడూ లేవన్నారు. విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యమిచ్చి ప్రజారోగ్య సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి మెరుగైన వైద్య సేవలందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ, సచివాలయ హెల్త్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ వంటి పలు వైద్య పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అనంతరం కాకినాడ మెడికవర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత కాండ్రకోట నూకాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, సొసైటీ చైర్మన్ పల్ల గంగారావు, దేవస్థానం చైర్మన్ గవరసాని వీరాస్వామి, ఎంపీటీసీ జాగు వీరభద్రరావు, ఉప సర్పంచ్ జోకా నానాజీ, గుడివాడ, చదలాడ గ్రామాల సర్పంచ్‌లు కనపర్తి చీమదొర, ఒబిలిశెట్టి అబ్బాయి, లక్కాకుల కృష్ణ, సుందరెడ్డి రాజు, వైవీకే సాయి, గంటా రామస్వామి, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

పెట్టుబడిదారుల ప్రయోజనాలకే ప్రభుత్వాలు

బోట్‌క్లబ్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తూ పెట్టుబడుదారుల ప్రయోజనాలు నెరవేస్తున్నారని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు అన్నారు. సమాఖ్య ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సమావేశం శనివారం ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగింది. కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్‌లను తీసుకొస్తున్నారని విమర్శించారు. లేబర్‌కోడ్‌ల రద్దు కోసం ప్రభుత్వరంగ సంస్థల రక్షణకు కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. ఏప్రియల్ 16 నుంచి 18 వరకూ తిరుపతిలో జరిగే ఐఎఫ్‌టీయూ జాతీయ మహా సభలు విజయవంతం చేయాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ నెల 26న రాజమహేంద్రవరంలో జిల్లా మహాసభ నిర్వహించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. పరిశ్రమల్లో తరచూ జరుగుతున్న ప్రమాదాల నివారించాలని, కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని, ప్రమాదాలకు కారణమైన యజమానులపై అధికారులు చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఐఎఫ్‌టీయూ కార్యదర్శి కె.జోజి, జిల్లా కార్యవర్గ సభ్యులు దేపాటి సత్యనారాయణ, మరుకుర్తి శ్రీను, బంగారు సత్యనారాయణ పాల్గొన్నారు.

పరీక్షలను పండగలా భావిస్తే విజయం మీదే



సమావేశంలో మాట్లాడుతున్న తోటకూర సాయిరామకృష్ణ

సామర్లకోట: పరీక్షా కాలాన్ని పండగలా భావిస్తే ఎటువంటి ఒత్తిడీ ఉండదని పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల తల్లిదండ్రులు భరోసా ఇవ్వాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత తోటకూర సాయిరామకృష్ణ సూచించారు. వచ్చేనెల 3 నుంచి 18 వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు సంబంధించి స్థానిక బచ్చుఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో శనివారం నిర్వహించిన సమావేశంలో సాయిరామకృష్ణ పాల్గొన్నారు. ఈ ఏడాది పరీక్షలు కేవలం ఆరు పేపర్లు మాత్రమే రాయాల్సి ఉంటుందని చెప్పారు. ప్రశ్నలకు సమాధానాలను ప్రత్యేక బుక్‌లెట్‌లో రాయాలని, సమయ పాలన పాటించాలన్నారు. నేటి పబ్లిక్ పరీక్షలు విద్యార్థి దశలో కీలకమని, అయితే ఒత్తిడి లేకుండా సమాధానాలు రాస్తే విజయం సులభంగా సాధించవచ్చునని తెలిపారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ చందలాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ మంచి బోధన చేసే ఉపాధ్యాయులు ఉన్నారని, వారిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.గోవిందు, కె.అరుణ, కేవీవీ సత్యనారాయణ, కె.శ్రీనివాసు, వి.రాజు, బి.శ్రీలక్ష్మి, పీఎస్ లక్ష్మి, పి.బ్రహ్మానందం తదితరులు ఆయా సబ్జెక్టులపై వివరించారు.

ముసాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



కలశాలు, సారె పట్టుకుని ఊరేగింపుగా వెళుతున్న కరప గ్రామ మహిళలు



వేములవాడ గ్రామదేవత ముసాలమ్మతల్లికి కరప గ్రామస్తులు పట్టుకెళ్లిన సారె



వేములవాడ గ్రామదేవత ముసాలమ్మతల్లి

కరప: వేములవాడ గ్రామదేవత ముసాలమ్మతల్లి పునఃప్రతిష్ఠ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఆలయకమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. గ్రామదేవత పుట్టింటివారైన పుణ్యమంతుల అప్పారావు, సూర్యావతి దంపతులు అమ్మవారికి పూజలు చేశారు. వేములవాడ, పరిసర గ్రామాలవారు అధికసంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నారు. పుణ్యమంతుల సత్యనారాయణ, ఆలయకమిటీ సభ్యుల పర్యవేక్షణలో అన్నసంతర్పణ చేశారు.

కరప గ్రామదేవత తరపున సారె..

ఈ సందర్భంగా ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, లోహిదాస్‌కుమార్ దంపతులు, వైస్ ఎంపీపీ పాట్నీడి భీమేశ్వరరావు, కరప ఉప్పాలమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు కరపకు చెందిన 500 మంది మహిళలు కలశాలు పట్టుకుని, వివిధరకాల స్వీట్లు, పండ్లు, సారె తొట్టిరిక్షాలో ఉంచి, బాలికల కోలాటం, డోలుసన్నాయితో ఊరేగింపుగా మూడుకిలోమీటర్లు పాదయాత్రచేసి వేములవాడలోని ముసాలమ్మ ఆలయానికి వెళ్లి కలశాలను, సారెను ఉంచి ప్రత్యేకపూజలు చేశారు. గ్రామసర్పంచ్ కమిడి మంగాదేవి, శంకర్‌దంపతులు, కరప డీసీ మాజీ చైర్మన్ బండే తాతాజీ, పుణ్యమంతుల సత్యనారాయణ, ఆలయకమిటీ సభ్యులు కరప నుంచి సారె తీసుకొచ్చిన మహిళలకు స్వాగతం పలికి, ప్రసాద వితరణ చేశారు.

ఆనందమీనందమాయె..



మత్స్యకారులకు చిక్కిన చేపలు

కొత్తపల్లి: సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు శనివారం భారీగా మత్స్య సంపద చిక్కింది. సుమారు రూ.5 లక్ష విలువైన కోణాలు, చందువాలు, రొయ్యలు మత్స్యకారుల వలలకు చిక్కాయి. అమినాబాద్ శివారు చేపలరేవులో వీటిని కొనేందుకు వ్యాపారులు పోటీపడ్డారు. ఈ చేపలను తమిళనాడు, కేరళ, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాలకు ఎగుమతి చేస్తామని వ్యాపారులు తెలిపారు.